

ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రత సోమవారం గరిష్ఠం : 38.0 కనిష్ఠం : 26.0

దళారీల కందులు

కొనుగోలు కేంద్రాల్లో గోల్‌మాల్..!

దళారులతో కుమ్మక్కైన కొందరు నిర్వాహకులు



(వివరాలు 6లో..)



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, జేసీ శివనారాయణ శర్మ, టీడీపీ, దళిత సంఘాల నాయకులు



డప్పులు వాయిస్తున్న ఎంపీ అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్



జడ్పీ హాలులో అంబేడ్కర్ చిత్రపటం వద్ద పుష్పాంజలి

దేశాన్ని మలిచిన నాయకుడు

హక్కులు కల్పించిన మహనీయుడు

అంబేడ్కర్‌ను కొనియాడిన వక్తలు

ఘనంగా 134వ జయంతి వేడుకలు

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): సామాన్య వ్యక్తిగా పుట్టి భారతదేశాన్ని మలిచిన నాయకుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వక్తలు అన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 134వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, జేసీ శివనారాయణ శర్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జడ్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం డప్పులు, ఉరుములు వాయిస్తూ జడ్పీ కార్యాలయానికి చేరుకున్నారు. డీపీఆర్‌సీ సమావేశ మందిరంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడనే సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి అంబేడ్కర్ అని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ హక్కులు కల్పించేందుకు ఆయన చేసిన కృషి ఎనలేదని అన్నారు. జ్ఞానం, సమానత్వం, స్వేచ్ఛ విలువల కోసం ఆయన పరితపించారని అన్నారు. అణగారినవర్గాలకు స్వరమవుతూ, చదువు ద్వారా చైతన్యాన్ని, రాజ్యాంగం ద్వారా హక్కులను, బౌద్ధ ధర్మం ద్వారా మానవత్వాన్ని అందించారని అన్నారు. ఆయన నాయకత్వం లేకపోతే.. నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, హక్కులు బలంగా ఉండేవి కావేమోనని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో డీఆర్వో మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, ఎస్సీ సంక్షేమశాఖ డీడీ రాధిక, డీటీడబ్ల్యూఓ రామాంజనేయులు, డీఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డ్వామా పీడీ సలీం బాషా, సమగ్రశిక్ష ఏపీసీ శైలజ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, విభిన్నప్రతిభావంతుల శాఖ ఏడీ వినోద్ జడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర అధికారి ప్రతినిధి ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న తదితరులు పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా దివ్యాంగులకు ఉపకరణాలు, రుణాలను అందజేశారు. 12 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.27.55 లక్షల మెగా చెక్కును అందజేశారు. వృత్తి విద్యా కోర్సులు అభ్యసిస్తున్న 24 మంది విభిన్న ప్రతిభావంత విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు, ఐదుగురు విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్లు, నలుగురు బధిరులకు టచ్‌ఫోన్లను అందజేశారు.

రెండు రోజుల్లో పరిష్కరిస్తాం

పిన్నేపల్లికి నీటిని సరఫరా చేసే పైప్‌లైన్‌ను పరిశీలించిన సర్పంచు, ఈఓ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పైప్‌లైన్‌ను పరిశీలిస్తున్న సర్పంచు, ఈఓ

యాడికి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రెండురోజుల్లో పిన్నేపల్లి గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు చేపడతామని సర్పంచు అనురాధ, ఈఓ అశ్వత్థమనాయుడు తెలిపారు. గుక్కెడు కష్టాలు శీర్షికన పిన్నేపల్లి గ్రామంలో తాగునీటి ఇబ్బందులపై 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సర్పంచు, పంచాయతీ కార్యదర్శి, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ దేవకుమార్‌తో కలిసి పిన్నేపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామస్థులతో తాగునీటి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి నీటిని సరఫరా చేసే పైపులైన్‌ను పరిశీలించారు. వారు మాట్లాడుతూ తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి గతంలోనే పిన్నేపల్లికి తాగునీటి పైప్ లైన్ కనెక్షన్ ఏర్పాటు చేయించారని తెలిపారు. దాని నిర్వహణ లోపంతోనే తాగునీటి సమస్య తలెత్తిందని తెలిపారు. నీటిని సరఫరా చేసే పైప్‌లైన్ నిర్వహణపై గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. పిన్నేపల్లిలో తాగునీటి సమస్య లేకుండా చేస్తామని వారు తెలిపారు. నిర్వహణ లోపంతో పిన్నేపల్లి గ్రామంలో ఎక్కడైనా నీటి సరఫరాకు సమస్య తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

వానల్లు కురవాలి వానదేవుడా..!

పంటలు పండాలని ప్రార్థనలు..

చిన్నజలాలపురంలో వనభోజనాలు



చిన్నజలాలపురంలో వనభోజనాలకు ఊరేగింపుగా వెళ్తున్న గ్రామస్థులు

శింగనమల ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): 'వానల్లు కురవాలి వానదేవుడా.. పంటలన్నీ పండాలి వానదేవుడా..' అంటూ శింగనమల మండలంలోని చిన్నజలాలపురం గ్రామస్థులు వనభోజనాలు చేశారు. గ్రామం మొత్తం సోమవారం ఇళ్లకు తాళాలు వేసి వనభోజనాలకు వెళ్లారు. ఉదయం గ్రామ దేవతలను ఊరేగింపుగా గంపలతో వెళ్లి గ్రామ శివార్లలో వంటావార్పు చేసుకుని అక్కడే భోజనం చేశారు. సాయంత్రం గ్రామదేవతలతో ఊరేగింపుగా తిరిగి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం శ్రీరామనవమి తరువాత వనభోజనాలకు వెళతామని తెలిపారు.



చిన్నజలాలపురం గ్రామ శివార్లలో వంటలు చేస్తున్న గ్రామస్థులు

ఓయ్..! అంటే వాన

పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం





కల్లూరు వద్ద హైవే పై పడిపోయిన బోర్డు, తుంపెరలో ఇంటిమీద కూలిన చెట్టు..



బొమ్మనహాళ్ మండలం దేవగిరి వద్ద నేలకొరిగిన అరటి

అనంతపురం అర్బన్/నార్పల/గార్లదిన్నె, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం వర్షం పడింది. నార్పలలో ఓ మోస్తరు వర్షం పడింది. రాప్తాడు మండలంలోని బండమీదపల్లి గ్రామంలో వడగండ్ల వాన పడింది. అనంతపురం, గుత్తి, పుట్లూరు, బెళుగుప్ప, ఉరవకొండ తదితర మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి. వేసవి కాలమైనా ఓయ్ అంటే వాన కురుస్తోందని ప్రజలు పేర్కొంటున్నారు.

కూలిన ఇళ్ల పైకప్పులు

నార్పల మండలంలోని తుంపెర గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి బీసీ కాలనీలో ఇంటి పైకప్పులు కూలిపోయాయి. పలు చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి పోయాయి. పౌల్ట్రీ ఫాంలు ధ్వంసం అయ్యాయి. ఇళ్ల రేకులు ఎగిరిపడ్డాయి. చెట్లు నేలకూలిపోయాయి. రోడ్డు పక్కన చెట్లు విరిగి పడటంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తుంపెరలో భారీ ఆస్తి నష్టం కలిగింది. అయితే ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.

హైవేపై కూలిన బోర్డు

గార్లదిన్నె మండలంలోని కల్లూరులో 44వ జాతీయ రహదారిపై సోమవారం పెను ప్రమాద తప్పింది. సాయంత్రం వచ్చిన గాలి, వానకు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బోర్డు కిందకు పడిపోయింది. ఆ సమయంలో రహదారిపై వాహనాలు రాకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ రోడ్డుపై నిత్యం బెంగళూరు, హైదారాబాదుకు వందలాది వివిధ వాహనాలు వెళుతుంటాయి. ఎస్ఐ మహమ్మద్‌గౌస్ బాషా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఎక్స్‌కవేటర్‌తో బోర్డును తొలగించారు.

అన్నదాతకు కడగండ్లే

వడగండ్ల వానతో భారీ నష్టం

వేల ఎకరాల్లో దెబ్బతిన్న పంట

బొమ్మనహాళ్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీధరఘట్ట, గోనేహాళ్ తదితర గ్రామాల్లో రెండు రోజుల కిందట భారీ గాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. దీంతో కోత దశలోని పంటలన్నీ నేలమట్టమయ్యాయి. దాదాపు 1100 ఎకరాల్లో వరి, పత్తి, అరటి, మొక్కజొన్న, దానిమ్మ తదితర పంటలన్నీ నేలకొరిగి, ధాన్యం రాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. దేవగిరి గ్రామానికి చెందిన రైతులు ఆంజనేయులు, ఆనందమ్మ, మనోహర్‌చౌదరి ఐదెకరాల్లో అరటి సాగు చేశారు. ఇందుకుగాను దాదాపు రూ.8 లక్షలు పెట్టుబడి పెట్టారు. పంట చేతికందే సమయంలో కురిసిన వడగండ్లతో కూడిన భారీ వర్షానికి దిగుబడి అంతా నేలమట్టమై తీవ్రంగా నష్ట పోయామని మహిళా రైతు ఆనందమ్మ వాపోయారు. గోనేహాళ్ గ్రామానికి చెందిన రైతు కుబేర పొలాన్ని కౌలుకు తీసుకుని ఎకరాలో వరి, మూడు ఎకరాల్లో పత్తి పంటలను సాగు చేశాడు వడగండ్ల వానకు పంటంతా నేలమట్టమైంది. దాదాపు రూ. 3లక్షల పెట్టుబడి నష్టం జరిగిందని వాపోయాడు. గోనేహాళ్ గ్రామానికి చెందిన కేశవరెడ్డి నాలుగు ఎకరాలలో కర్బూజకు రూ. 4.లక్షలకుపైబడి ఏడు ఎకరాల్లో వరి సాగుకు దాదాపు రూ.మూడు లక్షలు పెట్టుబడి పెట్టినట్లు తెలిపాడు. వారంలో దిగుబడి చేతికి వచ్చేదన్నారు. రూ.11 లక్షలు వరకు లాభం వచ్చేదని, ఇప్పుడీ అకాల వర్షంతో సర్వం నాశనమైందని కన్నీటి పర్యంతమయ్యాడు. శ్రీధరఘట్ట గ్రామానికి చెందిన రైతు మల్లికార్జున పదెకరాల్లో వరి, ఐదు ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. రెండు పంటలకు రూ.10 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు. చేతికి అందే పంటను వరుణుడు నిట్టనిలువునా ముంచేశాడని ఆ రైతు ఆవేనద వ్యక్తంచేశాడు. ప్రభుత్వం సాయం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

అరటి మొత్తం నేలపాలైంది

రెండు ఎకరాల్లో అరటి పంట సాగు చేశా. మొత్తంగా రూ.3 లక్షల వరకు పెట్టుబడి పెట్టా. వరుణదేవుడు మాపై పగబట్టి పంటను నేలపాలు చేశాడు. వారంలో కోత కోయాల్సి అరటి తోట గాలివాన బీభత్సానికి నేలమట్టమైంది. అరటి కాయలపై వడగండ్లు పడటంతో అవి ఎందుకూ పనికిరాకుండా పోయాయి. ఏమి చేయాలో దిక్కు తోచడం లేదు.

- అంజనేయులు రైతు, దేవగిరి

పిల్లలను ఎలా చదివించాలో...

ఎంతో కష్టపడి నాలుగు ఎకరాలలో కర్బూజ, ఏడు ఎకరాల్లో వరి పంట సాగు చేశా. గాలులతో వాన రావడంతో దిగుబడి మొత్తం నేలపాలైంది. గత ఏడాది నీరు అరకొరగా రావడంతో 14 ఎకరాలు ఎండిపోయింది. కనీసం పెట్టుబడి కూడా రాలేదు. ఇలా ఏటా నష్టం జరుగుతూ ఉంటే వ్యవసాయం ఎలా చేసేది? ఎలా పిల్లలను చదివించేది? ప్రభుత్వమే మాలాంటి రైతులను ఆదుకోవాలి.

- కేశవరెడ్డి, రైతు, గోనేహాళ్



వడగండ్లకు రాలిపోయిన వరి కంకిని చూపిస్తున్న రైతు

ఇద్దరు యువతుల బలవన్మరణం

పెళ్లి ఇష్టంలేక ఇంజనీరింగ్ అసిస్టెంట్..

మన్నీలలో బధిర యువతి..



రేణుక (ఫైల్)

అనంతపురం క్రైం/న్యూటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అనంతపురం రూరల్ మండల పరిధిలో సోమవారం ఇద్దరు యువతులు ఆత్మహత్య చేసుకున్నారు. పెళ్లి ఇష్టంలేక సచివాలయ ఉద్యోగి ఉరి వేసుకోగా, మన్నీలలో ఓ బధిర యువతి విషం తాగారు. ఆ రెండు కుటుంబాలలో తీవ్ర విషాదం అలుముకుంది.

కల చెదురుతుందనా..?

ఉన్నత ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న సమయంలో తల్లిదండ్రులు పెళ్లి నిశ్చయించడాన్ని జీర్ణించుకోలేక ఇంజనీరింగ్ అసిస్టెట్ రేణుక(24) ఉరి వేసుకున్నారు. బహుషా.. వివాహం జరిగితే తన కల సాకారం కాదని ఆమె భావించి ఉండొచ్చు. అనంతపురం రూరల్ మండలం పూలకుంటకు చెందిన రేణుక.. ఆకుతోటపల్లి పంచాయతీలో విధులు నిర్వహించేవారు. పెళ్లికి వారం మాత్రమే గడువు ఉండటంతో పెద్దలందరూ ఆ పనుల్లో నిమగ్నమయ్యారు. ఇంతలోనే వారిలో అంతులేని విషాదం నింపి.. రేణుక సోమవారం బలవన్మరణానికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన పెద్ద నారాయణస్వామి, ఈశ్వరమ్మ దంపతులకు ముగ్గురు కూతుళ్లు. పెద్ద కూతురు ఉపాధ్యాయిని, ఆమెకు వివాహం చేశారు. చిన్న కూతురు డిగ్రీ చదువుతోంది. రెండో కూతురు రేణుక సచివాలయ ఉద్యోగి. అంతకన్నా ఉన్నత ఉద్యోగం కోసం కష్టపడేవారు. పోటీ పరీక్షలు రాసేవారు. గ్రూప్-2 పరీక్షలు కూడా రాసినట్లు తోటి ఉద్యోగులు చెబుతున్నారు. విధి నిర్వహణలో చురుగ్గా ఉండేవారని, అప్పగించిన పనులను చిత్తశుద్ధితో పూర్తి చేసేవారని అంటున్నారు. అలాంటి అమ్మాయి ఆత్మహత్యకు పాల్పడటం ఆవేదన కలిగిస్తోందని అన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. పీఆర్ డీఈ లక్ష్మీనారాయణ, ఏఈ వెంకట శేషయ్య, ఎంపీడీఓ దివాకర్ తదితరులు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తల్లి ఈశ్వరమ్మ గుండెలవిసేలా విలపించారు. ఆమెను ఓదార్చడం ఎవరివల్లా కాలేదు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత పీఆర్ డీఈ, ఇతర అధికారులను విచారించారు. ఆత్మహత్యకుగల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రేణుక కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు.

విషం తాగిన కీర్తన..

మన్నీల గ్రామానికి చెందిన లక్ష్మయ్య కూతురు కీర్తన(24)కు పుట్టుకతో వినికిడి లోపం ఉంది. ఈ కారణంగా ఆమెకు మాటలు కూడా రాలేదు. కొంత కాలం క్రితం బెంగుళూరులో బధిరులకు సంబంధించిన ఓ ప్రైవేట్ కార్యాలయంలో ఆమె పనిచేశారు. మూడు నెలల క్రితం తిరిగి వచ్చి.. అనంతపురం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌లో ఉండేవారు. మూడు రోజుల క్రితం ఇంటికి వెళ్లిన ఆమె.. సోమవారం ఎవరూ లేని సమయంలో విషం తాగారు. కుటుంబ సభ్యులు గమనించి పెద్దాసుపత్రికి తరలించారు. కాసేపటికే ఆమె మృతిచెందారు. ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ఇటుకలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



నీరుంతరాయం

● హంద్రీనీవా వెడల్పునకు నీటి సమస్య ● తవ్వేకొద్దీ ఊరుతున్న నీరు (వివరాలు 6వ పేజీలో..)



ప్రొద్దుటూరు నుంచి వెనక్కి వచ్చిన కందుల లారీలు

కొనుగోలు కేంద్రాల్లో గోల్‌మాల్..!

- దళారులతో కుమ్మక్కైన కొందరు నిర్వాహకులు
- వారి నుంచే అధికంగా కొనుగోలు
- అసలైన రైతులకు అన్యాయం
- రిజిస్ట్రేషన్ చేసుకున్నా.. ఫలితం శూన్యం..
- 13 లారీల కందులు నాసిరకంగా ఉన్నట్లు నిర్ధారణ
- వెనక్కి పంపిన ప్రొద్దుటూరు గోదాము అధికారులు

దళారీల కందులు!

అనంతపురం అర్బన్/పుట్టపర్తి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి జిల్లాలో కందుల కొనుగోలులో గోల్‌మాల్ వ్యవహారం నడుస్తోంది. జిల్లాలోని కొన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అసలైన రైతులను పక్కన పెట్టి కొందరు దళారులు, వ్యాపారులతో కుమ్మక్కై వారు తెచ్చిన కంది ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. మద్దతు ధరతో కందులు కొనుగోలు చేయాలంటే తప్పనిసరిగా ఎంతోకొంత డబ్బుగానీ, 50 క్వింటాళ్లకు క్వింటా కందులు అదనంగా ఇవ్వాలని షరతు పెట్టినట్లు తెలిసింది. బహిరంగ మార్కెట్‌లో కంటే మద్దతు ధర ఎక్కువగా ఉండటంతో తప్పని పరిస్థితుల్లో కొందరు రైతులు ఆయా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అడిగిన మేరకు ఒప్పుకునే పరిస్థితి నెలకొంది. పలు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎక్కువ శాతం వ్యాపారులు, దళారులు తెచ్చే కందులను మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణాలోపమే ఇందుకు కారణమన్న విమర్శలున్నాయి. కార్యాలయంలోని కొందరు సిబ్బందికి పెత్తనం అప్పగించి, బాధ్యత కలిగిన అధికారులు మిన్నకుండిపోతున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.



ప్రొద్దుటూరు గోదాములో కందుల నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

దళారులతో కుమ్మక్కు

రైతుల నుంచి కనీస మద్దతు ధరతో కందులు కొనుగోలు చేసే బాధ్యతను ఏపీ మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వం అప్పగించింది. ఆ అధికారులు.. రైతు ఉత్పత్తిదారుల సంఘా(ఎఫ్‌పీఓ)లు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘా(పీఏసీఎస్)లకు కొనుగోలు బాధ్యతలు అప్పగించారు. శ్రీసత్యసాయి జిల్లాలో 20 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. గతేడాది డిసెంబరు మొదటి వారంలో రైతు సేవాకేంద్రాల్లో పేర్ల నమోదు ప్రక్రియ మొదలు పెట్టారు. ఈ ఏడాది జనవరి 20వ తేదీ నుంచి కొనుగోళ్లు ఆరంభించారు. ఈసారి జిల్లాకు 7,200 మెట్రిక్ టన్నుల కందులు కొనుగోలు చేయాలని టార్గెట్ ఇచ్చారు. ఇప్పటిదాకా 6,400 మెట్రిక్ టన్నులకుపైగానే కొనుగోలు చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో 2024-25 ఖరీ్‌ఫలో 92,750 ఎకరాల్లో కంది పంట సాగు చేశారు. 28,642 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని ఆ శాఖ అధికారులు అంచనా వేశారు. తక్కువ మోతాదులో కొనుగోలు చేసేందుకు టార్గెట్ విధించడం రైతులకు ఇబ్బందికరంగా మారింది. సందట్లో సడేమియా అన్న చందంగా కొందరు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు.. దళారులు, వ్యాపారులతో కుమ్మక్కై వారు తెచ్చిన కందులను కొనుగోలు చేసేందుకు మక్కువ చూపుతూ జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు మండలాల్లో రాజకీయ నాయకులు సిఫార్సు చేసిన వారి పంటను మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్న విమర్శలున్నాయి. పలు కేంద్రాల పరిధిల్లో నిజంగా కంది పంట సాగు చేసిన రైతులు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్నా వారి గురించి పట్టించుకునే నాథుడే కరువైనట్లు సమాచారం. వీరి నిర్వాకం మూలంగా రైతులకు మద్దతు ధర కల్పించి, ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పడుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బహిరంగ మార్కెట్‌లో కందులు క్వింటా రూ.6 వేల నుంచి రూ.6200 పలుకుతోంది. ప్రభుత్వం క్వింటా మద్దతు ధర రూ.7550తో కొనుగోలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కొందరు కేంద్రాల నిర్వాహకులు పలు రకాలుగా మభ్యపెడుతూ సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలున్నాయి. ఈనెల 20వ తేదీతో కందుల కొనుగోలు ఆఖరు గడువుగా విధించారు. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నా తమ కందులు కొనుగోలు చేయకపోవడంతో ఏం చేయాలో తోచని అయోమయంలో బాధిత రైతులు కొట్టుమిట్టాడుతున్నారు.

13 లారీల కందులు నాసిరకంగా నిర్ధారణ

శ్రీసత్యసాయి జిల్లా రొద్దం మండలం నుంచి ప్రొద్దుటూరులోని ఏపీ గిడ్డంగుల సంస్థ గోదాముకు గత నెల మొదటి వారంలో 13 లారీల కందులను తీసుకెళ్లారు. రొద్దం నుంచి పంపిన కందులు నాణ్యతగా లేవన్న కారణంతో అక్కడి గోదాము అధికారులు తిరస్కరించారు. స్థానిక ఆర్డీఓ, అధికారుల సమక్షంలో ప్రతి లాట్‌లోని కందుల నాణ్యతను పరిశీలించారు. నాసిరకంగా ఉన్నట్లు తేలడంతో 13 లారీల (ఒక్కో లారీ 30 మెట్రిక్ టన్నులు) 390 మెట్రిక్ టన్నుల కందులను వెనక్కి పంపారు. దళారులతో కుమ్మక్కై నాసిరకం కందులు కొనుగోలు చేయడమే ఇందుకు కారణమన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాలో డబ్ల్యూడీఆర్‌ఏ (వేర్‌హౌస్ డెవలప్‌మెంట్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా) గుర్తింపు పొందిన గోదాములు అనంతపురం, గుంతకల్లు, బెలుగుప్ప, కణేకల్లు ప్రాంతాల్లో ఉన్నాయి. అప్పట్లో జిల్లాలోని గోదాములు ఖాళీగా లేకపోవడంతో ప్రొద్దుటూరు గోదాముకు తరలించారు. అక్కడి అధికారుల తనిఖీలో నాసిరకంగా తేలడంతో వెనక్కి పంపారు. ఆ 13 లారీల కందులను ఏం చేశారన్నది సందిగ్ధంగా మారింది. ప్రొద్దుటూరు గోదాము అధికారులే తిరిగి ఆ కందులను తీసుకున్నారని సంబంధిత అధికారులు చెబుతున్నారు. తాము తిరిగి తీసుకోలేదని ప్రొద్దుటూరు గోదాముల అధికారులు స్పష్టం చేస్తుండటం గమనార్హం. తిరస్కరించిన కందులను తిరిగి జల్లెడ పట్టి ఇతర గోదాములకు పంపించి ఉంటారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఆ విషయంపై సంబంధిత అధికారులు సమస్య ఏమీ లేదని చెబుతున్నారే తప్ప.. స్పష్టమైన సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం.




ప్రొద్దుటూరు గోదాములో నాణ్యత పరిశీలనతో నాసి రకంగా తేలిన రొద్దం మండలం కందులు



ఏపీ మార్క్‌ఫెడ్ శ్రీ సత్యసాయి జిల్లా కార్యాలయం

అధికారుల పర్యవేక్షణాలోపం..

కందుల కొనుగోలులో సంబంధిత ఏపీ మార్క్‌ఫెడ్ అధికారుల పర్యవేక్షణాలోపంతోనే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియను తరచూ పరిశీలిస్తూ పర్యవేక్షించి ఉండుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్న వాదనలు వినిపిస్తున్నాయి. శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుంటే తప్ప.. కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల ఆగడాలకు అడ్డుకట్ట పడే పరిస్థితి లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి ఏ మేరకు జిల్లా యంత్రాంగం చొరవ చూపుతుందో వేచిచూడాల్సిందే.



భావప్రకటన స్వేచ్ఛను దుర్వినియోగం చేయొద్దు

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు: ఎస్పీ రత్న



మాట్లాడుతున్న ఎస్పీ రత్న

పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో కులమతాల మధ్య చిచ్చుపెట్టేవిధంగా వ్యాఖ్యలు చేసినా, భావప్రకటన స్వేచ్ఛను దుర్వినియోగం చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ రత్న హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. కదిరి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మున్వర్‌బాషా ఫేక్‌పట్టాలు సృష్టించి విక్రయించి సొమ్ముచేసుకున్న ఘటనలో ఆరు కేసులు నమోదు చేశామని అన్నారు. మున్వర్‌బాషాకు నోటీసులిచ్చి స్టేషన్‌కు పిలిపించి పలు విషయాల్లో విచారణ చేశామని తెలిపారు. పోలీసులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడాడని, ఇన్‌స్పెక్టర్ మాటలను రికార్డు చేసి సోషల్ మీడియాలో ఉంచి వర్గాల మధ్య చిచ్చుపెట్టేవిధంగా వ్యవహరించడంతో ఆయనపై కేసు నమోదు చేశామని అన్నారు. హిందూపురంలో కూడా మరో కేసు నమోదు చేశామని వివరించా రు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2)లో భావప్రకటన స్వేచ్ఛతో పాటు ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించరాదనే విషయాన్ని ప్రతిఒక్కరూ గమనించాలని తెలిపారు. గ్రూప్ అడ్మిన్లపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని, ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మత, కులపరమైన రెచ్చగొట్టేవ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. సమావేశంలో కదిరి డీఎస్పీ శివన్నారాయణస్వామి, సోషల్ మీడియా సీఐ తిమ్మారెడ్డి, ఎస్బీ ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

డ్వామా విజిలెన్స్‌లో విచారణ

డ్వామా విజిలెన్స్ విభాగంలో విచారిస్తున్న విడపనకల్లు ఎస్‌ఐ ఖాజా హుస్సేన్



అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): డ్వామా విజిలెన్స్ విభాగంలో విచారణ చేశారు. విడపనకల్లులో ఉపాధిహామీ సిబ్బంది 8 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఉపాధి నిధులు రూ.18.75 లక్షలు దుర్వినియోగమైనట్లు తేల్చారు. పాల్తూరు, ఆర్.కొట్టాల, కరకముక్కల గ్రామాల్లోనే నిధులు దుర్వినియోగమయ్యాయి. జాబ్‌కార్డు లేకున్నా బిల్లులు చెల్లించినట్లు గుర్తించారు. ఈ అంశాలపై సోమవారం స్థానిక డ్వామా కార్యాలయంలో విడపనకల్లు ఎస్‌ఐ ఖాజాహుస్సేన్ డ్వామా విజిలెన్స్ విభాగం మల్లికార్జున, పర్వీ‌ష్‌ను, ఎస్‌ఆర్‌పీ లక్ష్మీనారాయణ, డీఆర్‌పీలు మహేశ్వరమ్మ, ఇంతియాజ్, నరేష్‌ను విచారించారు. నిధులు దుర్వినియోగమైన వివరాలు, ఎంత మొత్తం అనే కోణంలో విచారణ సాగించారు. ఇప్పటికే విడపనకల్లులోని 8 మంది ఉపాధి సిబ్బందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా.. విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.



అగ్నిమాపక వారోత్సవాల్లో మాట్లాడుతున్న జిల్లా న్యాయాధికారి శ్రీనివాసులు

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు ప్రారంభం



ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఏపీ రాష్ట్ర 10వ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ మెమోరియల్ రగ్బీ సీనియర్ పురుషులు, మహిళల పోటీలను సోమవారం స్థానిక నీలం సంజీవరెడ్డి స్టేడియంలో రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2011లో రియో ఒలంపిక్స్‌లో రగ్బీని గుర్తించారని, ఏషియన్, ఎస్‌జీఎఫ్, నేషనల్ పోటీల్లో రగ్బీకి మంచి ఆదరణ ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 32 జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈనెల 23, 24వతేదీలలో మహిళలు, ఈనెల 26, 27వతేదీలలో గౌహతిలో జాతీయ స్థాయి రగ్బీ పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సుధా మోహన్‌రెడ్డి, ముఖ్యులు జానీశంకర్, సంపత్‌కుమార్, శ్రీనివాసులు రెడ్డి, రాజశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మండల కన్వీనర్ అరెస్ట్

కానిస్టేబుల్‌పై దౌర్జన్యం.. బాధితుల సొమ్ము స్వాహాపై కేసులు

రాయదుర్గం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): విధుల్లో ఉన్న పోలీసు కానిస్టేబుల్‌పై దురుసుగా ప్రవర్తించి చెయ్యి చేసుకున్న కేసులో వైసీపీ గుమ్మఘట్ట మండల కన్వీనర్ గొల్లపల్లి గౌని కాంతారెడ్డిని ఆదివారం అర్ధరాత్రి అరెస్టు చేసినట్లు సీఐ జయనాయక్ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఫిబ్రవరి 4వ తేదీన రాయదుర్గంలోని ఆర్టీఓ ఆఫీస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు చనిపోయారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించకుండా ప్రభుత్వ వైద్యశాల వద్ద గొల్లపల్లి, భూపసముద్రం గ్రామాలకు చెందిన వారిని పిలిపించి రోడ్డుపై ధర్నా చేశారు. రూ. 50 లక్షలు పరిహారం చెల్లించాకే పోస్టుమార్టం నిర్వహించాలని రోడ్డుపై బైఠాయించారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు విధుల్లో ఉన్న కానిస్టేబుల్ వీరేంద్రపై దురుసుగా ప్రవర్తించి చెయ్యి చేసుకున్నాడు. వైద్య చికిత్సల కోసం వచ్చిన రోగులకు ఇబ్బంది కలిగించి ట్రాఫిక్‌ను స్తంభింపజేసి ప్రజలకు ఆటంకం కలిగించడంతో కేసు నమోదు చేశారు. అదే విధంగా గుమ్మఘట్ట మండలం గొల్లపల్లికి చెందిన షేక్షావలి, షఫి అనే ఇద్దరు ద్విచక్రవాహనంలో వెళుతూ ప్రమాదంలో చనిపోయారు. వాహనానికి ఇన్సూరెన్స్ లేకపోవడంతో పెద్దల సమక్షంలో రూ.6లక్షల పరిహారం చెల్లించేలా కాంతారెడ్డి పంచాయతీ చేశాడని తెలిపారు. అప్పట్లో రూ. 1.25 లక్షలు మాత్రమే బాధితురాలు సలీమాకు చెల్లించి మిగిలిన రూ.4.75 లక్షల పరిహారం సొమ్మును కాంతారెడ్డి సొంతానికి వాడుకున్నాడన్నారని అన్నారు. బాధితురాలు పరిహార సొమ్మును ఇవ్వమని పదే పదే కాంతారెడ్డిని అడిగినప్పటికీ.. ఆమెపైనే దౌర్జన్యం చేయడంతో పోలీసులను ఆశ్రయించింది. దీంతో ఫిబ్రవరి 8న కేసు నమోదు చేశారు. ఈ రెండుకేసుల్లో కాంతారెడ్డిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచామని, కోర్టు రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ తెలిపారు.

అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివి

వారోత్సవాల్లో జిల్లా న్యాయాధికారి శ్రీనివాసులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జిల్లా న్యాయాధికారి శ్రీనివాసులు కొనియాడారు. సోమవారం జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయంలో వారోత్సవాలను నిర్వహించారు. జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయాధికారి శ్రీనివాసులు, అగ్నిమాపక శాఖ ప్రాంతీయ అధికారి భూపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ.. అగ్నిమాపక శాఖ సిబ్బంది పగలు, రాత్రి తేడా లేకుండా ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తారని కొనియాడారు. అగ్ని ప్రమాదాల నుంచి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగకుండా వారు చేసే సేవలు అభినందనీయం అన్నారు. ఈనెల 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించి అన్ని వర్గాల వారికి అవగాహన కల్పిస్తామని అగ్నిమాపక శాఖ ప్రాంతీయ అధికారి భూపాల్‌రెడ్డి తెలిపారు. న్యాయాధికారి శ్రీనివాసులు చేతుల మీదుగా వారోత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి నగరంలోని ప్రధాన రోడ్లలో ర్యాలీ చేపట్టి, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీఎఫ్‌ఓ లింగమయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద మహిళలకు ఉచిత శిక్షణ

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): నిరుపేద మహిళల కోసం అభయ ఫౌండేషన్, అవోపా ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మే నెలలో ఉచిత ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు జయంతి శ్రీనివాసులు శెట్టి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు గల మహిళలకు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ తదితర శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగలవారు 9490727460, 9182472138 నంబర్లను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.




హంద్రీనీవా కాలువలో వర్షపు నీరు నిలిచిన దృశ్యం

నీరుంతరాయం

హంద్రీనీవా వెడల్పునకు నీటి సమస్య

- తవ్వేకొద్దీ ఊరుతున్న నీరు
- అకాల వర్షాలతో పనులకు అంతరాయం
- హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్‌లో జోరుగా అర్త్ వర్కులు

వజ్రకరూరు మండలం పొట్టిపాడు వద్ద జరుగుతున్న బ్లాస్టింగ్ పనులు



గుంతకల్లు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): వేగవంతంగా జరుగుతున్న హంద్రీనీవా వైడెనింగ్ పనులకు డీవాటరింగ్ సమస్యగా మారింది. కాలువ డీప్‌కట్‌లో నీటిని తోడుతున్నా ఊటల కారణంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనికితోడు వేసవిలో అకాల వర్షాల వల్ల డీవాటరింగ్ ఇబ్బందులు రెండింతలయ్యాయి. కెనాల్ వైడెనింగ్ పనులు మూడు కాంట్రాక్టు కంపెనీలకు ఇచ్చినా, పనులు త్వరగా పూర్తిచేయాలన్న టార్గెట్ ఉండటంతో తొమ్మిది థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారా భారీస్థాయిలో మిషనరీని ఇన్‌స్టాల్ చేసి పనులు చేపట్టారు. మట్టికట్టలు ఉన్నచోట్ల ఎంబ్యాంక్‌మెంట్ షిఫ్టింగ్ పనులతోపాటు, డీప్‌కట్‌లో రాతి చట్టలను తొలగించడానికి బ్లాస్టింగ్ పనులను కూడా ఏకకాలం చేపట్టారు. కిందటివారంలో హంద్రీనీవాలో జరుగుతున్న పనులను జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించడంతో పనులు వేగవంతం అయ్యాయి.

అకాల వర్షాలతో అంతరాయం

హంద్రీనీవా వైడెనింగ్ పనులు చేపట్టడానికి ముందే కాలువలో నిలిచి ఉన్న నీటిని తొలగించే పనులను చేపట్టారు. జిల్లాలో డీప్‌కట్ ఉన్న బుగ్గసంగాల, రాగులపాడు పంప్‌హౌస్ దిగువన తదితర ప్రాంతాలలో కెనాల్‌లో నీటి ఊటల కారణంగా యంత్రాలతో నిరంతరాయంగా డీవాటరింగ్ పనులు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతోంది. తోడే కొద్దీ నీరు ఉబికి వస్తుండటంతో బ్లాస్టింగ్ పనులకు అంతరాయం ఏర్పడుతోంది. ఈ పరిస్థితుల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. శుక్రవారం అర్ధరాత్రి, శనివారం మధ్యాహ్నం కుండపోత వర్షాలు కురవడంతో కాలువలోకి ఇన్‌లెట్ల ద్వారా పెద్ద మోతాదులో వర్షపు నీరు వచ్చి చేరుతోంది. దీంతో ఓ వైపు ఎంబ్యాంకింగ్ షిఫ్టింగ్ పనులు చేస్తూనే, డీవాటరింగ్ పనులను ముమ్మరంగా చేపట్టారు.

డీప్‌కట్‌లో బ్లాస్టింగ్

హంద్రీనీవాలో బుగ్గసంగాల, కసాపురం, జీ కొట్టాల, రాగులపాడు పంపుహౌస్ పైపైపున, వీసీ ప్యాపిలి గ్రామాల వద్ద ఉన్న మట్టికట్టలు, అక్విడెక్టు మినహా మిగతా కాలువ లోతుగా ఉండటంతో ఆ ప్రాంతాల్లోనూ వైడెనింగ్ పనులను ప్రారంభించారు. కాలువలో చాలా ప్రాంతాలు రాతిమయంగా ఉండటంతో వైడెనింగ్ కోసం వాటిని గుల కొట్టడానికి బ్లాస్టింగ్ పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. బోరు యంత్రాలతో రాతి చట్టలకు రంధ్రాలు చేసి లోపల ఘాతాలను పేల్చి రాళ్లను ముక్కలుచేసి తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంబ్యాంకింగ్ అర్త్ వర్కులతోపాటు, డీప్‌కట్ వైడెనింగ్ పనులను కూడా ఏకకాలం చేపట్టి నిర్ణీత రెండు నెలల్లో వెడెల్పుచేసిన కాలువను సిద్ధం చేయడానికి చర్యలు చేపట్టారు. ఈ నెల 8వ తేదీన జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు వైడెనింగ్ పనులను పరిశీలించారు. ఆ సందర్భంగా జూన్ 12-15 తేదీల్లోగా పనులను పూర్తిచేసి ఖరీఫ్ సీజన్‌కు 3,850 క్యూసెక్కుల నీటిని పారిస్తామని ప్రకటించారు. దీంతో కాంట్రాక్టు కంపెనీలు పనులను వేగవంతం చేశాయి.



కసాపురం వద్ద కాలువలో సిల్టు తొలగింపు పనులు

మట్టికట్టలపై ప్రత్యేక శ్రద్ధ

హంద్రీనీవా కాలువను వెడెల్పు చేసే పనుల్లో భాగంగా ఎంబ్యాంకింగ్ షిఫ్టింగ్‌తోపాటు లైనింగ్ పనులు కూడా చేపట్టాల్సి ఉంటుంది. 3,850 క్యూసెక్కుల స్థాయిలో నీటిని పారించాలంటే మట్టికట్టలు గట్టిగా ఉండాలి. అందుకే బండ్ ప్రాంతం ఉన్నచోటంతా లైనింగ్ చేయనున్నారు. కాలువలో ఇదివరకే నిర్మించిన వంతెన ప్రదేశాల్లో 3,850 క్యూసెక్కుల నీరు పారేలా ముందే జాగ్రత్తలు తీసుకోవడంతో ఇప్పుడు వాటిని పునర్నిర్మించే అవసరం తప్పింది. కాగా గుంతకల్లు మండలంలో కేవలం పది కి.మీ.ల మేర కాలువ ఉండగా, అందులో దాదాపు సగం మట్టికట్టగానే ఉండటంతో ఆ ప్రాంతమంతా సిమెంట్ లైనింగ్ చేయనున్నారు. దీంతో లైనింగ్ ఉన్నచోట్ల బోర్లు రీచార్జ్ కావడం కష్టంగా మారనుంది. ఇదిలా ఉండగా, వంతెనల వద్ద కాలువను వెడల్పు చేసే అవసరం లేనిచోట సిల్టు తొలగింపు పనులను కూడా చేపట్టారు.

న్యూస్ బాక్స్

అశ్వవాహనంపై ఊరేగిన కోదండరాముడు

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవరోజున సోమవారం మొదటిరోడ్డులోని కాశీవిశ్వేశ్వర కోదండరామాలయంలో కోదండ రాముడు అశ్వవాహనంపై ఊరేగుతూ భక్తులకు కనువిం దు చేశారు. ఉదయం సీతారాములకు వివిధ అభిషేకాలు, సహ స్రనామార్చన నిర్వహించారు. సాయంత్రం విశేషంగా అలంక రించిన రథంలో అశ్వవాహనంపై స్వామివార్లను ఆశీనులను చేసి ఊరేగించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): నగరంలోని నవోదయ కాలనీకి చెందిన నయీముద్దీన్‌కు రూ.2.03 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అందజే శారు. ఎంపీ సోమవారం నగర శివారులోని క్యాంపు కార్యాల యంలో బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.

● చెన్నేకొత్తపల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సోమవారం ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీచేశారు. టీడీపీ స్థానిక కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఐదుగురు లబ్ధి దారులకు రూ.4.62లక్షల చెక్కులను అందజేశారు. తెలుగు మహిళా ప్రధానకార్యదర్శి రామసుబ్బమ్మ, నాయకులు అంకే అమరేంద్ర, రామకృష్ణారెడ్డి, మాడెం సూర్యనారాయణరెడ్డి, యజ్ఞే శంకర్, హరినాథరెడ్డి, చెన్నకేశవులగౌడ్, చిన్నముత్యాలరెడ్డి, బాస్కర్, నరసింహులు, ఈడిగ బార్గవగౌడ్ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

అనంతపురం రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలం లోని కురుగుంట గ్రామం ఇందిరమ్మ కాలనీలో టీడీపీ నాయకు లు సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ చేపట్టారు. సోమవారం గ్రామ కమిటీ అధ్యక్షుడు విజయ్‌కుమార్, స్టోర్ డీలర్, బూత్ ఇన్‌చార్జ్ రంగాయాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిం చారు.

●రామగిరి: టీడీపీ సభ్యత్వ కార్డులను వేగవంతంగా పంపిణీ చేయాలని రాప్తాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్‌నాయుడు పేర్కొన్నారు. టీడీపీ స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఇప్పటికే ని యోజవకర్గంలో 35వేలకుపైగా సభ్యత్వకార్డులు పంపిణీచేశా మని, మరో రెండు రోజుల్లో పూరి స్థాయిలో పంపిణీ చేసేం దుకు నాయకులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, పేరూరు అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు చైర్మన్ లక్ష్మీనారాయ ణరెడ్డి, రాధాక్రిష్ణ, పేపర్‌శీన, మాజీ సర్పంచ్‌లు ముత్యాలు, శ్రీని వాసులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి: డీఎస్పీ

గార్లదిన్నె, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతోగానో దోహదపడుతాయని అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన సోమవారం సాయంత్రం స్థానిక ఎస్ఐ మహమ్మద్‌గౌస్‌తో కలసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో రైస్‌మిల్లులు, వివిధ షాపుల నిర్వహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సీసీ కెమరాల ప్రాధాన్యాన్ని వివ రించారు.

ఫ్లెక్సీ వివాదం

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఓ ఫ్లెక్సీలోని కొటేషన్ వివాదానికి దారి తీసింది. అంబేడ్కర్ జయంతి సందర్భంగా జడ్పీ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు అంబేడ్కర్ కొటేషన్‌తో కూడిన ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. 'ఒక గుడి కడితే వెయ్యి మంది భిక్షగాళ్లు తయారవుతారు... అదే ఒక బడి కడితే వెయ్యి మంది మేధావులు తయారవుతారు.' అనే అంబేడ్కర్ కొటేషన్‌తో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీనిపై బీజేపీ నాయకులు, దళిత సంఘాల నాయకుల మధ్య వివాదం తలె త్తింది. దళిత సంఘాల నాయకులు అక్కడే నిరసనకు దిగారు. అక్కడే ఉన్న డీఎస్పీ, సీఐలు, పోలీసులు కలుగజేసుకొని వివా దాన్ని సద్దుమణిగించారు.

శిశుగృహకు ల్యాక్టోజెన్ ప్యాకెట్ల వితరణ

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశుగృహలో ఆశ్రయం పొందుతున్న నవజాతా శిశువుల కోసం ల్యాక్టోజెన్ ప్యాకెట్లు వితరణ చేశారు. సాయి ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు అధ్యక్షుడు విజయసాయికుమార్ సోమవారం సాయంత్రం మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ నాగమణిని కలిసి ల్యాక్టోజెన్ ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో శిశుగృహ మేనేజర్ దీప్తి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్

నార్పల ,ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నార్పలకు చెందిన ప్రదీప్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. తన మీద నమ్మకంతో తనకు ఈ అవకాశం కల్పించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షు డు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు మారేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రైజింగ్ రాజశేఖర్ గౌడ్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలి యజేశారు.

బ్యాడ్మింటన్ టోర్నీ విజేతలు మల్లి, మధు

అనంతపురం క్లాక్‌టవర్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): డీఎస్‌ఏ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతలుగా మల్లి, మధుసూదన్ రెడ్డి నిలిచారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక అశో క్‌నగర్‌లోని డీఎస్‌ఏ ఇండోర్‌స్టేడియంలో సోమవారం షటిల్ బ్యాడ్మింటన్ ఆరో ఇంటర్నల్ టోర్నీ నిర్వహించారు. ఇందులో హోరాహోరీగా సాగిన ఫైనల్ పోటీల్లో నరేష్-బాలు జోడిపై మల్లి-మధుసూదన్ రెడ్డి జోడీ రెండు పాయింట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో మల్లి-మధుసూదన్ రెడ్డి విజేత లుగా, నరేష్-బాలు రన్నర్స్‌గా, షణ్ముక-నరసింహారెడ్డి జోడి తృతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు డీఎస్‌ఏ ఇండోర్ స్టేడియం అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు శ్రీనివాసులు, సుబ్బారావు చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వెంకటరామిరెడ్డి, రాజా, రామకృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, నాయుడు, వన్నూ రప్ప, హనుమంతరెడ్డి, రాజేంద్రప్రసాద్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఫైట్‌మాస్టర్ల నివాళి


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రామ్‌లక్ష్మణ్

నార్పల, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): స్థానిక సిద్ధార్థ పిరమిడ్ ధ్యాన కేంద్రంలో ధ్యాన సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం నిర్వ హించిన అంబేడ్కర్ జయంతి వేడుకులకు సినీ ఫైట్ మాస్టర్స్ రామలక్ష్మణ్ ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధ్యాన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత


శింగనమలలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తదితరులు..


కేక్ కట్ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తదితరులు

ఘనంగా అంబేడ్కర్ జయంతి

(ఆంధ్రజ్యోతి, న్యూస్ నెట్‌వర్క్)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయం తిని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిం చారు. నగరంలో ఎస్సీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను నిర్వహించారు. మాజీ మేయర్ స్వరూప, సరిపూటీ రమణ, నాయకులు గంగారామ్, కూచి హరి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వరన్, సుధాకర్ యాదవ్, కృష్ణకుమార్, లక్ష్మీనరసింహులు, బాలాంజనేయులు, సిమెంట్ పోలన్న, కుంచెపు వెంకటేష్, నెట్టెం బాల కృష్ణ, మణికంఠ బాబు, మాజీ జడ్పీటీసీ విశాలాక్షి, టీఎన్ఎస్ఎఫ్ వెంకటప్ప, సైఫుద్దీన్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఓంకార్‌రెడ్డి, ఇస్మాయిల్, శిరిసాల రాంబాబు తదితరు లు పాల్గొన్నారు. అలాగే నగరంలోని డీటీసీ కార్యాల యంలో డీటీసీ వీర్రాజు, అనంతపురం ఆర్టీఓ సురేష్ నాయుడు, కళ్యాణదుర్గం ఆర్టీఓ రమేష్, ఎంవీఐలు తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అలాగే రాజ్యాంగ హక్కుల రక్షణ సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మూర్తి ఆధ్వర్యంలో కోర్టు రోడ్డులోని సంస్థ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. ఏడీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సీఈఓ సురేఖ రాణి, ఎస్‌డీ ఎల్‌సీఓ బాల గంగాధర్ తదితరులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. గృహనిర్మాణ శాఖ కార్యాల యంలో మేనేజర్ ఖాసిం, అల్తాఫ్ హుస్సేన్, డీఈ దేవ రకొండ రామమూర్తి తదితరులు, నెహ్రూ యువ కేంద్రం అనుబంధ ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ నాయక్ ఆధ్వ ర్యంలో స్థా నిక జడ్పీ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కార్యాల యంలో నిర్వహించిన వేడుకల్లో ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని ముఖ్యఅతిథిగా హాజరై అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. డిప్యూటీ సీఎంఈ రమేష్‌బాబు, పీఓ చంద్రాయుడు, ఏఓ లక్ష్మీదేవి, డీఎం నాగభూపాల్ తదితరులు పాల్గొన్నారు. జిరసం, జేవీవీ ఆధ్వర్యంలో జడ్పీ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీ కార్యాల యం ఆవరణంలోని పంచాయతీరాజ్ ఈఈ, డీఈ-1, 2 కార్యాలయాల్లో అంబేడ్కర్ జయం తిని నిర్వహించారు. ఈఈ ప్రభాకర్ రెడ్డి, డీఈలు అరుణ్‌కుమార్, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల్లో అంబేడ్కర్‌కు ఘననివాళులర్పించారు. అలాగే జిల్లా పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని ఏఓ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు వర్ల శంకర్ తదితరులు జిల్లా పరిష త్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక వ్యవ సాయ మార్కెట్ కమిటీలో నిర్వహించిన వేడుకల్లో యార్డు అ సిస్టెంట్ కార్యదర్శి రూప్‌కుమార్, సూపర్ వైజర్లు కేశవ కుమార్, నాగేంద్ర తదితరులు పాల్గొ న్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ దివాకర్, ఎంపీపీ వరలక్ష్మి, జడ్పీటీసీ చంద్రకుమార్ తదితరులు నివాళులర్పించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు రమణ ఆధ్వర్యంలో జడ్పీ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. మండలంలోని మన్నీల గ్రామంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వ హించారు. గార్లదిన్నె, శింగనమల, నార్పల, ఆత్మ కూరు, రాప్తాడు, రామగిరి, చెన్నే కొత్తపల్లి, కనగాన పల్లి మండ లాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో వివిధ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబే డ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గార్లదిన్నె మండలం కల్లూరులో టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఎంపీపీ వెంకటనారాయణ, డీసీ చైర్మన్ చంద్రశేఖర్ నాయుడు, గేటు క్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. శింగనమలలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నజలాల పురం ఓబిలేసు, నల్లప్ప తది తరులు, సీపీఎం నాయకులు భాస్కర్, సూర్య ప్ర కాశ్ తదితరుల ఆధ్వర్యంలో తప్పెట్ల పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేశారు. పెరవ లి ఎస్సీ కాలనీ యువకులు అంబేడ్కర్ చిత్రపటాన్ని ఉరే గించారు. నార్పలలో టీడీపీ జిల్లా నాయకుడు ఆలం వెంకటనరసానాయు డు ఆధ్వర్యంలో అంబేడ్క ర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. రాప్తాడులోని టీడీపీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సర్పంచ్ తిరుపాలు తదితరులు పాల్గొన్నారు. రామగిరి మండలంలో జరి గిన వేడుకల్లో టీడీపీ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కుంటి మద్ది రంగయ్య, సీనియర్ నాయకులు రామ్మూ ర్తినా యుడు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయు డు తదితరులు పాల్గొన్నారు. చెన్నేకొత్తపల్లిలో అందరి వాడు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్‌కట్ చేశారు. కనగానపల్లిలో ఎస్ఐ మహమ్మద్ రిజ్వాన్, సర్పంచ్ అంకే రామక్రిష్ణ, తెలుగుయువత బ ట్టా సురేష్‌చౌదరి, ఎమ్మార్పీఎస్ నాయకులు నివాళుల ర్పించారు. టీడీపీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీ నర్ యాతం పోతలయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుదాకర్‌చౌదరి తదితరులు, శివపురంలో జోగి అంజి నప్ప అంబే డ్కర్‌కు నివాళర్పించారు. ఆత్మకూరులోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ మండలకన్వీనర్ శ్రీని వాసులు, నాయకులు నారాయణస్వామి, నూరి, హను మప్ప తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో...


జడ్పీ వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


కల్లూరులో నివాళులు అర్పిస్తున్న ముంటిమడుగు కేశవరెడ్డి


రాప్తాడులో...


నార్పలలో నివాళులర్పిస్తున్న జనసేన నాయకులు


రామగిరిలో నివాళులర్పిస్తు టీడీపీ, ఎస్సీ సెల్ నాయకులు



చెన్నేకొత్తపల్లిలో...


కనగానపల్లిలో...


క్షీరాభిషేకం చేస్తున్న ఆలం వెంకటనరసానాయుడు

అందరి వాడు.. అంబేడ్కర్

● ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కేవలం కొందరు వాడు కాదని... అందరి వాడని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం మండలంలోని సోములదొడ్డి గ్రామంలో నిర్వహిం చిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో రూ.60లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభిం చారు. అనంతరం గ్రామ సమీపంలోని సోములదొడ్డి సర్కిల్‌లో ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. తర్వాత టీడీపీ నాయకుడు వాసుదేవరెడ్డి మొక్కుకున్న మేరకు... పార్టీ అధికారం చేప ట్టడంతో పాటు ఎమ్మెల్యేగా పరిటాల సునీత గెలిచారు. దీంతో టీడీపీ నాయకులతో కలసి ఆలయంలో 101 కొబ్బరి కాయలు కొట్టారు. అక్కడి నుంచి ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వలన మనమంతా ఐక్యంగా, సమానంగా జీవిస్తున్నామన్నారు. అంబేడ్కర్ సూచించిన మార్గం లోనే మనమంతా నడవా లని పిలుపునిచ్చారు. టీడీపీ మండల కన్వీనర్ జింకాసూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాముురాయి రఘు, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాము రాయి వెంక టేష్, మాజీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నాయకులు శ్రీనివాసులు, రామ్మోహన్, విశ్వనాథ్, సుబ్బారావు, సాయినాథ్, హనుమంతరెడ్డి, సంజీవ్ రెడ్డి, నాగలింగారెడ్డి, వీరనారప్ప, రామాంజినేయులు, బాబు, రామకృష్ణ, చల్లా నాయుడు, రాంబాబు, కిరణ్, సుబ్బు పాల్గొన్నారు.

'రైతుల బంగారు రుణాలు రెన్యువల్ చేయాలి'

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రైతుల బంగారు రుణా లపై వడ్డీ కట్టించుకుని, రుణాలను రెన్యువల్ చేయాలని ఏపీ రైతుసంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖరరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అనంత పురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణను ఆర్అండ్‌బి అతిథిగృహంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో రైతులు పెట్టుబడి ఖర్చులకోసం వడ్డీ వ్యాపారస్తులనుండి అప్పులు చేసి, తమ ఇళ్లల్లోని కొద్ది బంగారాన్ని బ్యాంకుల్లో తాకట్టుపెట్టి కష్టపడి పంటలు పండిస్తున్నా.. కష్టానికి తగ్గ ప్రతి ఫలం రావడం లేదన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి

● ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాలకు సమాజంలో సమాన మైన హక్కులు కల్పించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవిష్యత్ తరాలకు మహనుభావుడిగా నిలచిపోయారని ఎమ్మెల్యే బం డారు శ్రావణిశ్రీ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శింగన మలలో సోమవారం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్యర్యంలో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్, టీడీపీ, కూటమి నాయకుల ఆధ్యర్యంలో స్థానిక చెరువు వద్ద నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభివృద్ధికి అంబేడ్కర్ చేసిన కృషి అమోఘమన్నారు. అంబేడ్కర్ తీసుకొచ్చిన సంస్కరణలు భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమలో టీడీపీ నాయకులు ఆదినారాయణ, దండు శ్రీనివాసులు, డేగల కృష్ణమూర్తి, మారుతి నాయుడు, పసువుల శ్రీరామిరెడ్డి, వీర నారప్ప సత్తి, ఓబిరెడ్డి, చిన్న అంజనేయులు, ఎం.ఆదినారాయణ, మాసూల చంద్ర, అనిల్, వీరా, బి. నానగేంద్ర, కుళ్ళాయప్ప, రహంతుల్ల, అట్టే ధను, సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ కార్డుల పంపిణీ : వచ్చే స్థానిక ఎన్నికల్లో అందరూ కలిసి పనిచేసి సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను క్లీన్ స్వీప్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గిఫ్ట్ ఇవ్వాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పిలుపుచ్చారు. ఆమె సోవారం శింగ నమలలో పార్టీ సభ్యత్వ కార్డులను కార్యకర్తలకు పంపిణీ చేసే కార్యక్ర మానికి హాజరై మాట్లాడారు.

● బుక్కరాయసముద్రం: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఆమె సోమ వారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి టీడీపీ నేతలతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తహసీల్దార్ పుణ్యవతి, ఎంపీడీఓ సాల్మన్‌రాజ్, ఎంపీపీ సునీత, టీడీపీ నేతలు పసుపుల శ్రీరామిరెడ్డి, ఓబు లపతి, దళిత సంఘం నేతలు చిన్నఅంజినేయులు తదితరుల పాల్గొ న్నారు. అలాగే సీపీఎం, దళిత సంఘాల అధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.

భూమన, సుబ్బారెడ్డి మూల్యం చెల్లించుకుంటారు..

● ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): టీటీడీ గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్న భూమన కరుణాకర్‌రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో 11 మందికి రూ.12.15 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వెంకటేశ్వరస్వామి జోలికి వెళ్లిన వారు గతంలో ఏమయ్యారో అందరికి తెలుసునన్నారు. జగన్‌ను 11 సీట్లకే పరిమితం చేశారని, ఇక మీ రేమవుతారో చూసుకోవాలన్నారు. ఎక్కడో చనిపోయిన గోవుల చిత్రా లను తీసుకొచ్చి టీటీడీ గోశాలలో సిబ్బంది నిర్లక్ష్యంతో ఆవులు చనిపో యానని అసత్యప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఈ విషయంపై ఇప్పటికే టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడు చేయించిన విచారణలో అంతా అబద్ధమని తేలిందన్నారు. అసత్య ప్రచారాలు చేసి, హిందువుల మనోభావాలతో ఆడుకోవడాన్ని ఇప్పటికైనా మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో నాయకులు గంగారామ్, కూచి హరి, బాబాఫక్రుద్దీన్, డిష్ నాగరాజు, పరమేశ్వరన్, పీఎల్ఎన్ మూర్తి, రాయల్ మధు, సైఫుద్దీన్, నెట్టెం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విషు వేడుకలు


అలంకరణలో అయ్యప్పస్వామి

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కేరళీయుల సంప్రదాయ పండుగ విషు వేడు కలను సోమవారం నగరంలోని అయ్యప్పస్వామి మందిరాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. చెరువు కట్టపై వెలసిన అయ్యప్పస్వామి ఆలయంలో వేకువజామునే భక్తు లు స్వామి తొలిదర్శనం చేసుకు న్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కార్యవర్గం ఎమ్మెల్యేకి స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందజేసి సత్కరిం చారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బుట్నా మణికంఠ గౌతం, గురుస్వాములు వీరాంజనేయు లు, రంగాచారి, పార్థసారథి, వెంకటనారాయణ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని సత్కరిస్తున్న ఆలయ కార్యవర్గం

దళితవాడల్లో సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం: సీపీఎం

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): దళితవాడల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై ఉద్యమిస్తా మని సీపీఎం జిల్లా కార్యదర్శి, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లప్ప పేర్కొన్నారు. సీపీఎం, అనుబంధ సంగాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తం గా నిర్వహిస్తున్న సామాజిక చైతన్య యాత్ర సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా అంబేడ్కర్ నగర్‌లో నిర్వహించిన ముగింపు సభలో నల్లప్ప మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి నుండి అంబేడ్కర్ జయంతి వరకు నాలుగురోజులపాటు 18 మండలాలు, 86 గ్రామాల్లో దళిత కాలనీల్లో సామాజిక చైతన్య యాత్రను నిర్వహిం చామని, అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు.

అగ్నిమాపక శాఖ అధికారుల నిర్లక్ష్యం

● ఎర్రటి ఎండలో విద్యార్థులతో ర్యాలీ
● ద్విచక్రవాహనం మొరాయించడంతో సిబ్బందికి తిప్పలు
● అధికారుల తీరుపై పలు విమర్శలు



ఎర్రటి ఎండలో విద్యార్థులతో ర్యాలీ చేయిస్తున్న అగ్నిమాపక అధికారులు


వాహనం మొరాయించడంతో ఇబ్బందులు పడుతున్న ఉద్యోగి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): అగ్నిమాపక శాఖ వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో సోమవారం చేపట్టిన ర్యాలీలో ఆ శాఖ అధికారుల తీరు పలు విమర్శలకు దారి తీసింది. వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని అగ్నిమాపక శాఖ కార్యాలయంలో పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయాధికారితో పాటు ప్రాంతీయ అగ్నిమాపక శాఖాధికారి భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమానికి నగరంలోని ట్రైలీస్ స్కూల్, బాలాజీ విద్యాసంస్థలు, ఎస్ఆర్ఐటీకి చెందిన విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టడంలో అక్కడ అధికారులు ఘోరంగా విఫలమయ్యారు. ఎండ తాకిడికి తట్టుకోలేక పలువురు విద్యార్థులు కార్యాలయం ఆవరణం లోని చెట్ల నీడలో సేదదీరారు. విద్యార్థులకు అసౌకర్యం అయినప్పటికి ఎట్టకేలకు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. అయితే అక్కడ పంపిణీకి తెచ్చిన బిస్కెట్లు, శీతల పానియాలు విద్యార్థులతోపాటు పాల్గొన్న సిబ్బందికి కూడా సరిపోలేదు. దీంతో అక్కడ ఉన్న సిబ్బందే అధికా రుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగించుకొని ముఖ్య అతిథులు వెళ్లిపోయారు. డీఎఫ్ఓ, ఆర్ఎఫ్ఓలు వారి వారి చాంబర్లకు వెళ్లి పోయారు. అప్పటికే ఎండతాకిడి మొదలైంది. అక్కడ ఉన్న సిబ్బంది కూడా తమకు ఏమీ పట్టనట్లుగా ర్యాలీ ఏర్పాట్లను కొంతసేపు గాలికి వదిలేశారు. ఆఖరుకు ర్యాలీ తగిన చర్యలు చేపట్టారు. అప్పటికే మిట్టమధ్యాహ్నం అయిపోయింది. ఎర్రటి ఎండలోనే విద్యార్థులతో నగరంలోని ప్రధాన రోడ్లలో ర్యాలీ నిర్వహిం చారు. ఎండలో వారికి సౌకర్యాలు కూడా పట్టించుకోలేదు. అంతలోనే ర్యాలీలో ప్రదర్శనకు ఉంచిన ద్విచక్రవాహనం మొండికేసింది. దీంతో ఆ ద్విచక్రవాహనాన్ని నెట్టడానికి సిబ్బంది ప్రాణం మీదకు వచ్చినంతపనైపోయింది. వీటిని చూసిన నగర వాసులు ఎర్రటి ఎండలో ర్యాలీపై పలు విమర్శలు కురిపించారు.

మహనీయుడు అంబేడ్కర్: కాలవ



విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): సమాజంలో అసమానతల తొలగింపునకు అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని, ఆయన మహనీయుడని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కొనియాడారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలవ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి మొలకాల్మూరు రోడ్డులో ఉన్న విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగం రచించి సమాజంలో అసమానతలను తొలగించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రానున్న మూడేళ్ల కాలంలో ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలలో భాగంగా 20 లక్షల కుటుంబాలను ఆర్థిక, సామాజిక అభివృద్ధిలోకి తీసుకొస్తుందని తెలిపారు. అంబేడ్కర్ ఆశయసాధనలో భాగంగా అనేక వినూత్న విప్లవాత్మక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం: అమిలినేని



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామంటూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రజావేదిక వద్ద సోమవారం అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక విగ్రహం వద్దకు వెళ్లి నివాళులర్పించారు. అక్కడ టీడీపీ, ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ సేవలు ఎనలేనివన్నారు. ప్రతిఒక్కరూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అంబేడ్కర్ బాటలో నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపు తీసుకెళ్తున్నారని తెలిపారు. కంబదూరులో నిర్వహించిన జయంతి వేడుకల్లోనూ ఆయన పాల్గొన్నారు. టీడీపీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కుల సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అందరివాడు: ఎమ్మెల్యే జేసీ అశ్మిత్



తాడిపత్రిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే అశ్మిత్

తాడిపత్రి, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కొందరివాడు కాదనీ, అందరివాడని ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి తెలిపారు. జయంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని, బుగ్గ గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ పరితపించారన్నారు. ఆయన ప్రపంచ మేధావి అని పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్ల అందరికి సమాన న్యాయం జరుగుతోందని, కనుక ఆయన అందరివాడని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు ఎస్వీ రవీంద్రారెడ్డి, చింబిలి ప్రసాద్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడు అంబేడ్కర్: ఎమ్మెల్యే జయరాం



ఎమ్మెల్యే జయరాంకు మిఠాయిని తినిపిస్తున్న దళిత నాయకుడు

గుంతకల్లు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ రచన ద్వారా దేశానికి దిశానిర్దేశంచేసి, బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రాధాన్యతలను కల్పించిన మహనీయుడు అంబేడ్కర్ అని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత కేక్ కట్‌చేసి పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంబేడ్కర్ గొప్ప దార్శనికుడని, ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూనడవాలని సూచించారు. స్థానిక డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, జీఆర్పీ ఎస్పీ రాహుల్ మీనా అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉడేగోళం.. ఆదర్శం

కణేకల్లు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని 43 ఉడేగోళం గ్రామం అందరికీ ఆదర్శమని స్వచ్ఛభారత్ మిషన్ జిల్లా కో ఆర్డినేటర్ సునీత పేర్కొన్నారు. ఉడేగోళం గ్రామంలో సోమవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ అమలవుతున్న వందశాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్‌మిషన్‌లో భాగంగా ఉడేగోళం గ్రామాన్ని ఇప్పటికే ఉత్తమంగా గుర్తించిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, కార్యదర్శి మారుతి, టీడీపీ నాయకులు మారుతీప్రసాద్, అధికారులు త్రినాథ్, దేవరాజ్ పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

గుత్తి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఎ మ్మెల్యే గుమ్మనూరు జ యరాం తనయుడు గు మ్మనూరు ఈశ్వర్ పార్టీ కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. టీడీపీ సభ్యత్వ కార్డుతో కార్యకర్తల కుటుంబానికి భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సభ్యత్వం ఉన్న ప్రతిఒక్కరికీ సీఎం చంద్రబాబు ప్రమాద బీమా కిం ద రూ.5లక్షలు ఇన్సూరెన్స్ కల్పించి వారి కుటుంబానికి భరోసా ఇవ్వనున్నట్లు చెప్పారు. గాంధీ నగర్ సర్పంచు లింగమయ్య, నాయకులు సోమశేఖర్, శ్రీనివాసచౌదరి, కోనంకి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలోని 10వ వార్డులో బూజుగరిడి వద్ద టీడీపీ సభ్యత్వం చేసుకున్న కార్యకర్తలకు సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్‌పీరా, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నల్లబోతుల శ్రీనివాసులు, నాయకులు హమాలీ గోపాల్, వెంకటరమణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని వివిధ గ్రామాలలో టీడీపీ కార్యకర్తలకు సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. మండల కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కాలవ సన్నన్న, బీటీ ప్రాజెక్టు చైర్మన్ కాలవ రాజు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

పామిడి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎద్దులపల్లి లో సోమవారం గ్రామస్థులు ఏర్పాటు చేసిన మహాత్మాజ్యోతిరావు పూలే, అంబేడ్కర్ విగ్రహాలను తహసీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపీడీఓ తేజోత్స్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహనీయుల విగ్రహాల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విగ్రహాల దాత కుమార్‌రెడ్డిని అభినందించారు. సర్పంచు వెంకటరమణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గుత్తిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకుల నివాళి



ఉరవకొండలో..



గుంతకల్లులో జీఆర్పీ ఎస్పీ రాహుల్ మీనా నివాళి



విడపనకల్లులో దండోరా నాయకులు..

ఘనంగా బీఆర్ అంబేడ్కర్ జయంతి

● వాడవాడలా నివాళి

ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను గుంతకల్లు, ఉరవకొండ, తాడిపత్రి, శింగనమల, కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల్లోని అన్ని పట్టణాల్లో, గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే కేకులు కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి బీఆర్ అంబేడ్కర్ అని కొనియాడారు. సమాజంలో అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్యంలో అందరూ సమానమేనని చాటి చెప్పారని గుర్తు చేశారు. రాజ్యాంగం ద్వారా హక్కులను, చదువు ద్వారా చైతన్యాన్ని అందించిన మహానుభావుడని తెలిపారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్ని సంఘాల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. ర్యాలీలు చేశారు. వైద్య శిబిరాలు చేపట్టారు, పేదలకు పలు దాన ధర్మాలు సైతం నిర్వహించారు.



గుంతకల్లులో నివాళులర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు జగదీశ్



యల్లనూరు ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది నివాళి



శెట్టూరులో ఎంపీడీఓ కార్యాలయంలో..



బెళుగుప్ప తహసీల్దార్ కార్యాలయంలో..



రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో..



పామిడిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న తహసీల్దార్ శ్రీధరమూర్తి



పెద్దవడుగూరులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



కూడేరులో బీజేపీ నాయకులు..

ఈదురుగాలులకు నేలకొరిగిన అరటిపంట



కడవకల్లులో నేలకొరిగిన అరటిచెట్లు

పుట్లూరు, ఏప్రిల్14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కడవకల్లు గ్రామంలో సోమవారం రాత్రి వీచిన ఈదురుగాలులకు అరటిపంట నేలకొరిగింది. సుమారు 20మంది రైతులకు చెందిన పొలాల్లో అరటిచెట్లు దెబ్బతిన్నట్లు సమాచారం. చేతికి వచ్చిన పంట దెబ్బతినడంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాలేని పరిస్థితి నెలకొందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఐదెకరాల్లో మొక్కజొన్న పంట నష్టం

బెళుగుప్ప: మండలకేంద్రంలో ఆదివారం రాత్రి వీచిన ఈదురుగాలులకు రైతు ఎర్రిస్వామికి చెందిన ఐదు ఎకరాల్లోని మొక్కజొన్న పంట నేలపాలై నష్టం వాటిల్లింది. తమ పొలం మూడెకరాలతో పాటు మరో రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగుచేశానని, మరో పది రోజుల్లో పంట చేతికొస్తుందని ఆశతో వుండగా.. ఆదివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు మొత్తం నేలపాలైంద ని బాధితరైతు సోమవారం వాపోయాడు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

అంబేడ్కర్ విగ్రహానికి శ్రీరామిరెడ్డి కార్మికుల వినతి

కళ్యాణదుర్గంరూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చూడాలని కోరుతూ పట్టణంలోని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు స్థానిక బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న జీతాలు, ఈపీఎఫ్ చెల్లించాలని తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ అధికారుల్లో స్పందన కరువైందన్నారు. అందుకోసమే తమ సమస్యలను వినతిపత్రం రూపంలో అంబేడ్కర్‌కు సమర్పించామని తెలిపారు. అంతకు ముందు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరికి సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుతప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకుడు భవిత్ మద్దతు తెలిపారు.

కొనసాగిన సమ్మె

బెళుగుప్ప: మండలంలోని గంగవరంలో శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారానికి తొమ్మిదో రోజుకు చేరింది. పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల వేతనం, 40 నెలల పీఎఫ్, తాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్‌ను వెంటనే కేటాయించాలన్న డిమాండ్లతో వారు పంప్‌హౌస్ గేట్ ఎదుట నిరసన చేపట్టారు. తొమ్మిది రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించడం లేదంటూ కార్మికులు వాపోయారు. నిరసనలో చిక్కన్న, నాగరాజు, ఓబులేసు, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో గొడవ

● ఒకరికి తీవ్రగాయాలు

యాడికి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో గొడవపడి తలపై బీరు బాటిల్‌తో కొట్టడంతో గంగాధర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన యాడికిలో జరిగింది. స్థానిక హాస్పిటల్‌కాలనీకి చెందిన మహేష్, కోనుప్పలపాడు గ్రామానికి చెందిన గంగాధర్ స్నేహితులు. వీరిద్దరూ సోమవారం యాడికిలోని కుంటలో మద్యం సేవించారు. ఈ సమయంలో మద్యం కోసం ఇరువురి మధ్యన మాట మాట పెరగడంతో గొడవ పడ్డారు. ఈక్రమంలో మహేష్ బీరుబాటిల్‌తో గంగాధర్ తలపై బలంగా కొట్టాడు. తీవ్ర గాయాలవడంతో స్థానికులు తాడిపత్రి ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

తాడిపత్రి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలూరుకోనలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఉదయమే అర్చకులు.. స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఉత్సవమూర్తులకు కోనలో తీర్థవాది, వసంతోత్సవం, చక్రస్నానం చేయించారు. తర్వాత వివిధ రకాల పుష్పాలతో పుష్పయాగం నిర్వహించారు. చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

స్వామిని దర్శించుకున్న ఎస్పీ దంపతులు

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీదేవి, భూదేవి సమేత ఆలూరు రంగనాథస్వామిని ఎస్పీ జగదీష్ సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. అంతకుమునుపు అర్చకులు ఆలయ మర్యాదలతో వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి, ఆలయ ఈఓ రామాంజనేయులు, ఉన్నారు.



స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న అర్చకులు



ఆలయంలో ఎస్పీ దంపతులు

వైభవంగా వసంతోత్సవం



వసంతోత్సవంలో సంగమ్మ, సంగప్ప ఉత్సవమూర్తులు

కూడేరు: మండలకేంద్రంలో సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం వసంతోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ మే అర్చకులు ఆలయంలో స్వామివారికి వివిధ రకాల అభిషేకాలు, అలంకరణలు, ప్రత్యేక పూజలు చేశారు. అ నంతరం ఆలయ ఆవరణలో సంగమ్మ, సంగప్ప ఉత్సవ విగ్రహాలను పోనుగంటి ఆర్యవైశ్య సంఘం, ఆకులేటి గ్రామస్థుల ఆధ్వర్యంలో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. తర్వాత పల్లకిలో ఉంచి మాడవీధుల్లో ఊరేగిస్తూ వసంతాలు చల్లారు. చివరిలో కోనేటిలో సంగమ్మ, సంగప్పకు త్రిశూల స్నానం చేయించారు. దీంతో బ్రహ్మోత్సవాలు ముగిసినట్లు ఆలయ ఈఓ రమేష్ బాబు, అర్చకులు మహేష్, శివశంకర్ శాస్త్రి తెలిపారు.

మట్కాబీటర్ల అరెస్టు

తాడిపత్రి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఇందిరానగర్‌లో సోమవారం ఇద్దరు మట్కాబీటర్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.55000 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ గౌస్‌బాషా తెలిపారు. అందిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. అరెస్ట్ అయిన వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

విజ్ఞాన కేంద్రం ప్రారంభం

బెళుగుప్ప, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సోమవారం పూలే అంబేడ్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన కేంద్రాన్ని ఎస్ఐ శివ, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, శ్రీనివాస విద్యానికేతన్ కరెస్పాండెంట్ శ్రీనివాసులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ.. ఎస్సీ కాలనీలో విద్యార్థులను నవోదయ, గురుకులాలు ఇతర పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ఈకేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రేపు మండల సమావేశం

శెట్టూరు, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రఘురామ రావు సోమవారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల స్థాయి అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కళ్యాణదుర్గంరూరల్, ఏప్రిల్ 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాలువపల్లి వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గం వైపు నల్లబండల లోడుతో లారీ బయలుదేరింది. కాలువపల్లి వద్దకు రాగానే ఎదురుగా మరో లారీ వేగంగా వచ్చింది. దీంతో ప్రమాదవశాత్తూ ఆ రెండు లారీలు పరస్పరం ఢీకొన్నాయి. ప్రమాదంలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రజనీష్ బయాస్ (40) అనే వ్యక్తి మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని స్థానికులు చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని రూరల్ పోలీసులు సోమవారం పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరికి గాయాలు..

గుత్తి రూరల్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి) :మండలంలోని కొత్తపేట గ్రామశివారులోని 44వ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన ఎల్లప్ప, రమణ కలిసి బైక్‌పై అనంతపురానికి బయలుదేరారు. కొత్తపేట గ్రామశివారులోకి రాగానే బైక్ అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి వారిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

విరుపాపురం వద్ద ఒకరికి..

పెద్దవడుగూరు: మండలంలోని విరుపాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. గుత్తి పట్టణానికి చెందిన దస్తగిరి వ్యక్తిగత పనినిమిత్తం సోమవారం బైక్‌లో పెద్దవడుగూరుకు బయలుదేరాడు. విరుపాపురం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొంది. ప్రమాదంలో అతను తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుత్తి ఆసుపత్రికి తరలించారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

గుంతకల్లుటౌన్/ఉరవకొండ/తాడిపత్రి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక జిల్లా సహాయ అధికారి అశ్వర్థ సిబ్బందితో కలిసి అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 20వ తేదీ వరకు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, హాస్పిటళ్లు, విద్యాలయాలు, నివాసప్రాంతాలు, పరిశ్రమల వద్ద ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్ సీఐలు మనోహర్, ఏపీ మస్తాన్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఉరవకొండ, తాడిపత్రి పట్టణాల్లోని ఫైర్‌స్టేషన్‌లలో అగ్నిమాపక అధికారులు భీమ లింగయ్య, మోహన్‌బాబు అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం వహించారు. సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతి



నాగరాజు (ఫైల్)

ఉరవకొండ, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): పట్టణంలో సోమవారం నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలలో విషాదం చోటు చేసుకుంది. పెద్ద ముష్టూరు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త నాగరాజు, గ్రామస్థులతో కలిసి వేడుకలలో పాల్గొనేందుకు ఉరవకొండకు వచ్చారు. బైపాస్ నుంచి క్లాక్ టవర్ వరకూ ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న నాయకులు విజయ్‌భాస్కర్, గోవిందు, నెట్టిం బోస్ ఆసుపత్రికి చేరుకుని అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.

లక్ష్మీనారాయణస్వామి సేవలో డీఆర్ఎం

గుంతకల్లుటౌన్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): కసాపురం గ్రామంలో వెలసిన లక్ష్మీనారాయణస్వామి ఆలయాన్ని గుంతకల్లు రైల్వే డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్‌గుప్తా, మమత దంపతులు సోమవారం స్వామి వారిని సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి స్వామి దర్శనం చేయించి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు తగదు

గుత్తి, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై అసత్య ప్రచారాలు తగదని గాంధీ నగర్ సర్పంచ్ లింగమయ్య, లీగల్ సెల్ నాయకుడు సోమశేఖర్ పేర్కొన్నారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి తగు న్యాయం చేస్తున్నారని తెలిపారు. తనకు తెలియకుండా ఉద్యోగాలు, స్టోర్‌లు తదితర వాటికి ఎవరైనా డబ్బులు అడిగితే ఇవ్వద్దంటూ అనేకమార్లు కార్యకర్తలకు సూచించారన్నారు. ఏవరైనా డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని కూడా చెప్పారన్నారు. మామూడురుకు చెందిన ఎల్లప్ప తన కుమారుడు గిరీష్‌కు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్ ఇవ్వలేదని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని, అయితే దీనిపై ఎమ్మెల్యేపై అభియోగాలు చేస్తున్నారని, దీంతో ఎమ్మెల్యేకు ఎటువంటి సంబంధం లేదని అన్నారు. అవాస్తవాలు మాట్లాడడం తగదని అన్నారు. మాజీ సర్పంచు శ్రీనివాసచౌదరి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కళ్లుహోళలో వ్యక్తిపై హత్యాయత్నం

బొమ్మనహాళ్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలోని కళ్లుహోళ గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి ఒక వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది. ఎస్ఐ నబీరసూల్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సోమన్నగౌడ్ తన ఇంటి ముందు నిద్రిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన బీ గోవిందు, బీ వన్నప్ప పాత కక్షలు మనసులో పెట్టుకుని పిడిబాకుతో దాడి చేశారు. ఎడమచేతిపై రెండుసార్లు పొడిచారు. దీంతో సోమన్నగౌడ్ గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు, కుటుంబసభ్యులు మేల్కొనేలోపు ఆ ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. క్షతగాత్రుడిని బళ్లారి విమ్స్‌కు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సంగమేశ్వరుడికి విశేష పూజలు



పుష్పాలంకరణలో సంగమేశ్వరుడు

బొమ్మనహాళ్, ఏప్రిల్ 14(ఆంధ్రజ్యోతి): మండలంలో సింగానహళ్లి గ్రామం వద్ద వేదావతి హగరి నది వడ్డున వెలసిన సంగమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉత్సవాల్లో భాగంగా విశేష పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు స్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, పూజలు చేశారు. అనంతరం నైవేద్యం సమర్పించి మహా మంగళహారతి ఇచ్చారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ సంగమేశ్వరస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.